

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 19 మే 2026 పేజీలు : 10

## ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా పర్యాటక వారోత్సవాలు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గల స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థలో పర్యాటక వారోత్సవాలు సోమవారం ఘనం గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పర్యా టక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ కార్య క్రమం లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

5

## లారీల కోసం రోడెక్కిన రైతన్నలు





20 వేలు ఇస్తేనే లారీ పంపుతాం.. మొండికేసిన లారీ యూనియన్లు

జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తాం

సర్పంచ్ దయాకర్ గౌడ్ ఆగ్రహం

అన్నదాతలను ఆగం చేస్తున్న లారీ యూనియన్

7

## మహిళ సమైక్య సంఘాలపై సీఏల ఇష్టారాజ్యం



మహిళా సమైక్య సంఘాలతో ఆయా గ్రామాలలో సిఏలు ఇష్టారాజ్యంగా గోచరిస్తున్నారని పలు సంఘాలు ఆరోపస్తున్నాయి. మహిళా సంఘాలకు బ్యాంకు వద్ద నుంచి రుణాలు ఇప్పియాలంటే మహా ప్రసన్నాలు ఇవ్వాల్సిందే అని పలు గ్రామాల మహిళ సమైక్య సంఘాలు సీఏ ల పై పలు ఆరోపణలు చేస్తున్నారు. మహిళా సమైక్య సంఘాలకు సీఏ లో అనుకున్న వారికే బ్యాంకు వద్ద నుంచి రుణాలు ఇప్పిస్తూ ప్రజల సంఖ్యల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

8

## బోనమెత్తిన పద్మక్క

గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని, నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా జాతర ఉత్సవాలకు హాజరైన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకున్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



2

# రేపు మెడికల్ షాపులు బంద్






తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన అసోసియేషన్

**కొల్చారం( ప్రజాజ్యోతి) మే 18 :** ఈ నెల 20 న దేశవ్యాప్తంగా నిర్వహించే మెడికల్ షాప్ ల బంద్ పట్ల సోమవారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ లను . కొల్చారం.కౌడిపల్లి మరియు చిలిపిచేడ్ ఏరియా అసోసియేషన్ తరపున కలిసి బంద్ గురించి తెలియచేస్తు అసోసియేషన్ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మరియు కొల్చారం, కౌడిపల్లి, చిలిప్ చేడ్ ఏరియా ప్రధాన కార్యదర్శి ఆరుగొండ అశోక్ కుమార్, ఏరియా అధ్యక్షులు పొన్నం మనోహర్ గౌడ్,ఏరియా అసోసియేషన్ కోశాధికారి మాలి వెంకన్న, జిల్లా ఈసీ మెంబర్ కాలేరు శ్రీనివాస్, గోకని రాజా గౌడ్, సందీప్, రెడ్యా, ఏరియా అసోసియేషన్ నాయకులు నర్సింహారెడ్డి. ప్రభాకర్. ప్రశాంత్. శంకర్ గౌడ్. అనిల్ గౌడ్, ప్రేమ్. కుమార్ ,రహీం యూసుఫ్. హరీష్ గౌడ్. తదితరులు ఉన్నారు.

# బోనమెత్తిన పద్మక్క





నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్( ప్రజాజ్యోతి) మే 18:** గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని, నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించగా జాతర ఉత్సవాలకు హాజరైన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకున్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో జాతర ఉత్సవాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జాతరను జరుపుకోవడం సంతోషకరమన్నారు. రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పద్మ దేవేందర్ రెడ్డికి మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం. అంజగౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య,, గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్య గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ బండమీది దుర్గయ్య, మాజీ సర్పంచ్ గట్టయ్య, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, మాజీ సర్పంచ్ అశోక్, ముష్టి పెద్ద గంగయ్య,, రాజుల్ పేట గట్టయ్య మంగలి ఆంజనేయులు, శాకానోళ్ల అంజయ్య,,శ్రీధర్ రెడ్డి,,మెదక్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంబిపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నాం

**హైదరాబాద్** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న బతిఎజూశ్రీవణనీల ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాలలో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె. రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానంపై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, శీకాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్ప్ సిఇఒ దివ్య, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను ప్రారంభించిన వరంగల్ సీపీ

వరంగల్ : పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని మోటార్ ట్రాన్స్ పోర్ట్ విభాగంలో పోలీస్ కార్ల మరమ్మత్తుల కోసం నూతనముగా నెలకొల్పబడిన భారీ హైడ్రాలిక్ యంత్రంతో పాటు, వాహన టైర్లను తొలగించి, అమర్చే యంత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సోమవారం ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఈ యంత్రాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యం.టి విభాగంలో వాహనాల మరమ్మత్తుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన యంత్రాల ద్వారా పోలీస్ వాహనాల మరమ్మత్తు కోసం ప్రైవేట్ రిపేర్ సెంటర్లపై ఆధారపడకుండా స్వయంగా మరమ్మత్తులు చేపట్టడం ద్వారా సమయంతో పాటు, కొద్ది మొత్తంలో వ్యయాన్ని అదా చేసుకోవచ్చని, పోలీస్ వాహనాలను వినియోగించే అధికారులు, సిబ్బంది వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా వాహనాలను మరమ్మత్తుల కోసం పంపించాల్సిన అవసరం ఉండదని సీపీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, దార కవిత, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్,ఏసీపీలు నాగయ్య, అంతయ్య, సురేంద్ర, జితేందర్ రెడ్డి,సత్యనారాయణ, జాన్ నర్సింహులు ఆర్.ఐలు శ్రీధర్, స్పర్జన్ రాజ్, సతీష్, చంద్రశేఖర్, శ్రీనివాస్ తో ఇతర అధికారులు యం. టి విభాగం సిబ్బంది పాల్గొన్నారు

## కేబీఆర్ పార్క్ చుట్టూ పనులకు బ్రేక్...

**హైదరాబాద్ :** హైదరాబాద్లోని ప్రముఖ కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టుపక్కల ఉన్న చెట్లను నరకవద్దని ఆదేశిస్తూ న్యాయస్థానం స్టే విధించింది. ముఖ్యంగా కేబీఆర్ పార్క్ సమీపంలో 35 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను ఎలాంటి పరిస్థితుల్లోనూ టచ్ చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం కింద పనులు ప్రారంభించింది. అయితే, ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి, పార్కులోని జీవవైవిధ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు సోమవారం నాడు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహణ





**రాయికోడ్ మే 18 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఇటికేపల్లి గ్రామ రైతు వేదికలో సోమవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరకు సాగు అభివృద్ధి, చెరకు పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, శాస్త్రవేత్తలు చెరకు సాగులో అధిక దిగుబడులు సాధిం చేందుకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలను వివరించారు. ముఖ్యంగా నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఎరువుల సమతుల వినియోగం, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, చీడపీడల నియంత్రణ, పంట కోత అనంతర నిర్వహణ వంటి అంశాలపై రైతులకు సూచనలు అందించారు.ల ఏఆర్ఎస్ బసంత్‌పూర్ ప్రధాన శాస్త్రవేత్త డా. విజయ్ కుమార్ మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెరకు సాగు విస్తరణకు ప్రభుత్వం అంది స్తున్న ప్రోత్సాహకాలు, చెరకు రైతులకు లభించే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ చెరకు పంట ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందడంతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పాటు అందు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటికేపల్లి సర్పంచ్ టి. రాజు, సీడీసీ (చెరకు అభివృద్ధి సంఘం) చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ మోబిన్, ఏఆర్ఎస్ బసంత్‌పూర్ ప్రధాన శాస్త్రవేత్త డా. విజయ్ కుమార్, విజయలక్ష్మి, మటూర్ షుగర్ కేన్ ఫ్యాక్టరీ జీఎం రవీందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సారిక, వ్యవసాయ విస్తరణ అధికారులు శివ,మమత, షుగర్ ఫ్యాక్టరీ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ధర్నా





మాటలకూపరిమితంమయ్యి యాడది ఆయె ... ఉద్యోగాలు ఎప్పుడు.

స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ధర్నా.

గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మోనిన్ ఇండియా పరిశ్రమ గేటు వద్ద గుంతపల్లి గ్రామానికి చెందిన యువకులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు పరిశ్రమ ప్రధాన గేటు ఎదుట నిరసన కొనసాగింది. గ్రామంలోని చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర ప్రాంతాల వారికి అవకా శాలు కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, కాంట్రాక్టులు ఇస్తామని ఏడాది నుంచి హామీ ఇస్తూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.ధర్నా విషయం తెలుసుకున్న పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ అనిల్ పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ, ఎస్ఐలు ధర్నా వద్దకు చేరుకున్నారు. గ్రామస్తులు, హెచ్ఆర్ మేనేజ ర్‌తో చర్చించి సమస్యలను పరిష్కరిం చుకోవాలని పోలీసులు సూచించారు.

**ఆర్డీఓ సమక్షంలో హామీ ఇచ్చారు... ఇప్పటిదాకా అమలు లేదు"**

గ్రామస్తులు మాట్లాడుతూ... ఐదు నెలల క్రితం ఆర్డీఓ, తహసిల్దార్ సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులు గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటివరకు ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. గ్రామంలో అర్హత కలిగిన యువత ఎక్కువ మంది ఉన్నారని, వారి అర్హతల ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ దరఖాస్తుల వివరాలు చూపాలంటూ డిమాండ్ కంపెనీలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసిన వారిలో ఎవరికెవరికీ ఏ అర్హతలు ఉన్నాయో గ్రామస్తులకు చూపించాలని నిరసనకారులు డిమా ండ్ చేశారు. "మన గ్రామంలోని అర్హు లందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేశారు. సర్పంచ్ అనంత్ రెడ్డి హెచ్చ రిక గ్రామ సర్పంచ్ అనంత్ రెడ్డి మాట్లాడుతూ... పరిశ్రమ ఏర్పాటుకు తాను ఎంతో సహకరించానని, కంపెనీ రహదారి కోసం తన సొంత భూమిలోని 16 గుంటలు ఇచ్చానని తెలిపారు. పరిశ్రమ వెనుక భాగంలో ఉన్న ఇరిగేషన్ వాగులు, కాలువలు పూర్తిగా మూసివేశారని పేర్కొ న్నారు. స్థానికులకు ఉద్యోగాలు, కాం ట్రాక్టులు ఇవ్వకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చ రించారు. భారీగా పాల్గొన్న గ్రామ యువత, ప్రజాప్రతినిధులు ఈ ధర్నాలో గుంతపల్లి గ్రామ యువత, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 20న మెడికల్ షాపులు బంద్ విజయవంతం చేయాలి




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 18:** భారత్ కెమిస్టుల సమ్మెలో భాగంగా ఏఐఓసీడీ సంఘం పిలుపు మేరకు ఈ నెల 20న దేశవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ షాపుల బంద్‌ను విజయవంతం చేయాలని మెడికల్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఏ. సంతోష్ కుమార్ అన్నారు. హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ బంద్ విజయవంతం చేయాలని నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మెడికల్ షాపుల యజమానులకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆన్‌లైన్ మందుల విక్రయాలు, కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం, అక్రమ మెడికల్ వ్యాపారాలకు నిరసనగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ మందుల విక్రయాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థల ఆధిపత్యాన్ని అరికట్టాలని, నకిలీ మందుల విక్రయాలను నిలిపివేయాలని, చిన్న కెమిస్టుల హక్కులను పరిరక్షించాలని, జీఎస్ఆర్-220 నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ మజీద్, నారాయణఖేడ్ మెడికల్ అసోసియేషన్ ఈసీ సభ్యులు మునువరుద్దీన్, అశోక్ సేట్, పండరి రెడ్డి, జాబేర్, రాజేష్ రెడ్డి, హనుమాండ్లు సేట్, అబ్దుల్ నబీ, గోపాల్ రెడ్డి, దత్తు మహాశెట్టి, నాని, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**- మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 18:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పారిశుధ్య పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాల్లో మాత్రమే చెత్తను వేయాలని తెలిపారు. స్వచ్ఛ నారాయణఖేడ్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. పరిశుభ్రత నిబంధనలు పాటించని వారిపై జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా కేంద్రీకరణ, కార్పొరేటీకరణ విధానాలే నీట్ పరీక్ష వైఫల్యానికి కారణం

## కేంద్రం తీసుకువచ్చిన 'ఒకే దేశం ఒకే పరీక్ష' విధానంతో సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

### ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్



**అందోలు, మే18, (ప్రజాజ్యోతి):** నీట్ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న వరుస వైఫల్యాలు, పేపర్ లీక్ వ్యవహారాలు దేశ విద్యా వ్యవస్థలో నెలకొన్న తీవ్ర సంక్షోభానికి అద్దం పడుతు న్నాయి. దీనికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుస రిస్తున్న విద్యా కేంద్రీకరణ, కార్పొరేటీకరణ విధా నాలే కారణం అని ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. ఇటీవల నీట్ పేపర్ లీక్ అయి పరీక్ష రద్దయిన సందర్భంగా మహేష్ మీడి యాతో మాట్లాడుతూ..'ఒకే దేశం - ఒకే పరీక్ష' అనే నినాదంతో కేం ద్రం తీసుకు వచ్చిన ఈ విధానం రాజ్యాం గం కల్పిం చిన సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని విద్య అనేది ఉమ్మడి జాబితాలో ఉన్న అంశం అయిన ప్పటికీ, రాష్ట్రాల హక్కు లను కాలరాస్తూ కేంద్రం ఏక పక్షంగా వ్యవహరించడం వల్ల ప్రాంతీయ వైవిధ్యం, స్థానిక భాషలు, రాష్ట్ర బోర్డుల సిలబస్ లకు విలువ లేకుండా పోయింది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, పేద కుటుంబాల పిల్లలు వైద్య విద్యకు దూరమ వుతున్నారు.ఒకప్పుడు వైద్య విద్య అంటే ప్రతిభ, కృషి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థుల కలగా ఉండేది. కానీ నేడు అది కోచింగ్ మాఫియా, కార్పొ రేట్ విద్యా వ్యాపారం, కేంద్రీకృత పరీక్షల ఒత్తిడి, కోట్ల రూపాయల మార్కెట్గా మారిపోయింది. నీట్ పరీక్షల నిర్వహణలో వరుసగా బయట పడుతున్న పేపర్ లీకులు, అవకత వకలు, ఎన్ఐఏ వైఫల్యాలు ఇవన్నీ యాదృ చ్ఛిక ఘటనలు కావు. ఇవి దేశంలో అమల వుతున్న నూతన విద్యా విధానాల అసలు స్వరూపాన్ని బయటపె డుతున్నా యన్నారు. ఒకే దేశం-ఒకే పరీక్ష అనే నినాదాన్ని కేంద్ర ప్రభుత్వం గొప్ప సంస్కరణగా ప్రచారం చేసింది. కానీ వాస్త వానికి అది భారత సమాఖ్య వ్యవస్థపై దాడిగా మారింది. భారతదేశం భిన్న భాషలు, భిన్న విద్యా విధానాలు, ప్రాం తీయ సామాజిక పరిస్థితులతో కూడిన దేశం. అలాంటి దేశంలో ఒకే విధమైన పరీక్షను రుద్దడం అంటే విద్యలో సమాన త్వాన్ని కాదు, అసమానతలను మరింత పెంచడమే. సీబీఎస్ ఈ సిలబస్ ఆధారంగా రూపొందే నీట్ పరీక్షలు రాష్ట్ర బోర్డుల విద్యార్థులను తీవ్రంగా నష్టపర స్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇది మరింత అన్యాయంగా మారింది. ఎందుకంటే వారికి అవసరమైన కోచింగ్, ఆంగ్ల భాషా ప్రావీణ్యం, డిజిటల్ వనరులు అందు బాటులో ఉండవు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ ఆధారిత వైద్య ప్రవేశ విధానాలు ఎన్నో సంవత్సరాలు విజయవం తంగా కొనసాగాయి. స్థానిక విద్యార్థులకు అవకాశాలు లభించేవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా వైద్య విద్యలోకి వచ్చేవారు. కానీ నీట్ అమలుతో పరిస్థితి పూర్తిగా మారిపో యింది. ఇప్పుడు విద్యార్థి రెండు సంవ త్సరాలు ఇంటర్ చదవడం కాదు, అసలు జీవితం మొత్తం కోచింగ్ సెంటర్ చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు నేరుగా స్కూల్ వ్యవస్థనే నిర్వీర్యం చేసి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ పేరిట విద్యను వ్యాపారంగా మార్చేశారు. హైదరాబాద్, విజయవాడ, ఢిల్లీ వంటి నగరాలు కోచింగ్ పరిశ్రమల కేంద్రాలుగా మారాయి. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మార్కుల యంత్రాలుగా తయారు చేసు న్నారు. ఒక కుటుంబం తమ పిల్లవాడిని డాక్టర్ చేయాలంటే ఇంటిని అమ్ము కోవాల్సిన పరిస్థితి వస్తోంది. మధ్యతరగతి కుటుంబాలు అప్పుల్లో కూరుకు పోతున్నాయి. పేద విద్యార్థులు మొదటి నుంచే పోటీ నుంచి విరమిం చుకుం టున్నారు. ఇదే విద్యలో కార్పొరే టీకరణ అసలు రూపం. ప్రభుత్వ విద్యను బలహీన పరచి, ప్రైవేట్ కోచింగ్ సంస్థలు, కార్పొరే ట్ కాలేజీలకు లాభాలు చేకూర్చే విధంగా మొత్తం వ్యవస్థ పనిచేస్తోంది. నీట్ వ్యవస్థ వల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం తీవ్ర ంగా దెబ్బతింటోంది. ప్రతి సంవత్సరం కోచింగ్ ఒత్తిడి, పరీక్ష భయం, కుటుం బాల అంచనాలు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోటా వంటి నగరాల్లో వరుస ఆత్మహత్యలు దేశాన్ని కుదిపేశాయి. అయినా ప్రభుత్వం సమస్య మూలాలను అర్థం చేసుకోవడం లేదు. విద్యార్థులపై మరింత పోటీ, మరిం త ఒత్తిడి మోపుతోంది. వైద్య విద్యను సేవగా కాకుండా కేవలం మార్కెట్ పోటీగా మార్చింది. ఇది మానవీయత కోల్పోయిన విద్యా విధానం. 2018లో స్వతం త్ర వ్యవస్థగా ఎన్టీఏ ను ఏర్పాటు చేసి, విద్యను కేంద్రీకరించే విధానాలను పునాదులుగా చేసుకున్న బిజెపి, ఎన్టీఏ ద్వారా దేశ వ్యాప్తంగా విద్య వ్యవస్థకు జరుగుతున్న నష్టాన్ని మాత్రం నిరోధిం చడం లేదు. కె.రాధాకృష్ణన్ కమిటీ ఎన్టీఏ లో మార్పులు తేవాలని సూచించినా వాటిని బిజెపి పట్టించుకోలేదు. అందుకే ఇంత నష్టం జరుగు తుంది. నేషనల్ టెస్టిం గ్ ఏజెన్సీ పనితీరు కూడా పూర్తిగా ప్రశ్నార్థకమైంది. వరుసగా పేపర్ లీకులు, ఫలితాల్లో అవకతవకలు, గ్రేస్ మార్కుల వివాదాలు, సాంకేతిక తప్పిదాలు ఇవన్నీ సంస్థ సామర్థ్యంపై తీవ్రమైన అనుమా నాలు కలిగిస్తున్నాయి. లక్షల మంది విద్యా ర్థుల భవిష్యత్తు ఆధారపడే పరీక్షను నిర్వహించే సంస్థ కనీస పారదర్శకతను కూడా పాటిం చలేకపోతోంది. పేపర్ లీకుల వెనుక పెద్ద మాఫియా, రాజకీయ కార్పొరేట్ సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. పరీక్షా కేంద్రాల నుంచి కోచింగ్ సంస్థల వరకు విస్తరించిన అవినీతి గొలుసు విద్యా వ్యవస్థను పూర్తిగా కలుషితం చేస్తోంది. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు. ఇది కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విద్యా విధానాల సహజ ఫలితం. జాతీయ విద్యా విధానం-2020 కూడా విద్యలో కేంద్రీ కరణను, ప్రైవేటీకరణను మరింత వేగవ ంతం చేస్తోంది. రాష్ట్రాల హక్కుల ను క్రమంగా హరించి, మొత్తం విద్యా వ్యవస్థను కేంద్ర నియంత్రణలోకి తీసుకు రావాలని ప్రయత్నిస్తోంది. 'జాతీయ ప్రమా ణాలు' అనే పేరుతో స్థానిక అవస రాలు, భాషలు, సామాజిక న్యాయం అన్నీ పక్కనప డుతున్నాయి. విద్యను ప్రజల హక్కుగా కాకుండా మార్కెట్ అవసరాలకు అనుగు ణంగా మార్చే ప్రయత్నం జరుగు తోంది. వైద్య విద్యలో సామాజిక న్యాయం కూడా తీవ్రంగా దెబ్బతింటోంది. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ విధానాలపై దేశవ్యా ప్తంగా చర్చ జరగాలి. కోచింగ్ ఆధారిత వ్యవస్థను తగ్గించేలా పాఠశాల విద్యనే బలంగా మార్చాలి. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం నీట్ ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదిం పజేసు కోవాలి. ప్రజాస్వామ్య, సమానత్వ, శాస్త్రీ య విద్యా వ్యవస్థ కోసం పరిస్థితి ఏర్పడిందన్నారు.

## దత్తగిరి సందర్శించిన సివిల్ కోర్ట్ జడ్జ్

అధికమాస పూజలకు హాజరు

ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు



**జహీరాబాద్, మే 18(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని జహీరాబాద్ సివిల్ కోర్టు న్యాయ మూర్తి కవితా దేవి సందర్శించారు. ఆశ్రమంలో నిర్వహిస్తున్న అధికమాస వేడుకల్లో పాల్గొన్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద వైదిక పాఠశాల విద్యార్థులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని జ్యోతిర్లింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. దైవ స్వరూపిణి అనసూయ మాత ఆనంద నిలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. రుద్రయజ్ఞం, పూర్ణా హుతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ ఆమెను పూలమాలలు, శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

## బండి సంజయ్ మాతృమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రపురం(మే18 ప్రజాజ్యోతి)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తల్లిగారు అనారోగ్యంతో గచ్చిబౌలిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పి. అంజిరెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్ళి ఆమెను పరామర్శించారు.అక్కడ అందుబాటులో ఉన్న వైద్యులను అడిగి ఆమె ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న వైద్య సేవలను ఆయన తెలుసుకున్నారు. బండి సంజయ్ మాతృమూర్తి త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఎమ్మెల్సీ ఈ సందర్భంగా మీడియాతో పంచుకున్నారు.

# రక్తదాన శిబిరం మంచి స్పందన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నిర్వహన ఉత్సాహంగా పాల్గొన్న రక్త దాతలు డాక్టర్ అనిల్ రెడ్డి





**కల్హే ర్. 18.మే. ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రక్తదాన శిబిరం డాక్టర్ అనిల్ రెడ్డి.ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఇట్టి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కల్హే ర్ సర్పంచ్ కోడి గంగారం మరియు ఉప సర్పంచ్ పెరుమళ్ళ మహేష్ ఇరువురు కూడా యువ నాయకులు కోడి గంగారాం మాట్లాడుతూ జీవితంలో కనీసం ఐదు నుంచి పది సార్లు ఆరోగ్యం ఉండి రక్తదానం చేయడం ఓ గొప్ప వరమని రక్త దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని నిలిపిన వారము అవుతామని. ప్రతి ఒక్కరు రక్తదానాన్ని ఇవ్వడానికి ముందుకు రావాలని ఆయన తెలిపారు ప్రస్తుతం ప్రస్తుతం రచ్చ హీనతో చాలామంది రకరకాల వ్యాధులతో మంచానపడ్డ వారు ఉన్నారని అట్టివారికి జీవనాధారం రక్తదాన ముఖ్యం. ఉప సర్పంచ్ మహేష్ తెలిపారు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానాన్ని ఇవ్వాలని అలాగే ఈరోజు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఉపసర్పంచ్ పెరుమళ్ళఌ మహేష్ కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువతీ యువకులకు ప్రత్యేక మెమెంటో ఇచ్చి సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది యువకులు వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా పర్యాటక వారోత్సవాలు





**రూ.5 కోట్లతో కళాశాల బలోపేతానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన**


**జహీరాబాద్, మే 18(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గల స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థలో పర్యాటక వారోత్సవాలు సోమవారం ఘనం గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పర్యా టక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ కార్య క్రమం లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొ ేంషన్ సహకా రంతో సంస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. వీటితో పాటు నిథమ్ విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మి షన్ల ప్రక్రియను ప్రారంభించ డంతో పాటు, పర్యాటక శాఖ రూపొందించిన టూరిస్ట్ గైడ్ పోస్టర్‌ను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిలుగా విచ్చేసిన మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ని సన్మానించిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుప యోగంగా ఉన్న ఎస్ఐ ా వాచ్ఎం సంస్థను పునః ప్రాం ంభిం చుకో వడం సంతోషంగా ఉందన్నారు .ఈ సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ.5 కోట్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి కీలక ప్రకటన చేశారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తి పరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. ఎస్ ఐహె చ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీఇ చ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. యువత ఈ అవకాశా లను అందు కోవడానికి పర్యాటక, ఆతిథ్య హాస్పిటాలిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొం దించు కోవాలని, విదేశీ భాషలను కూడా నేర్చుకో వాలన్నారు. పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్,నిథమ్ డైరెక్టర్ వెంక ట రమణ,ఆత్మకమిటి చైర్మన్ రాంలిం గా రెడ్డి,సిడిసి చైర్మన్ ముబీన్, జహీ రాబాద్ పాల్గొన్నారు.

# మహిళా సమైక్యత, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు



రాయికోడ్ మే 18 (ప్రజా జ్యోతి): మహిళా సమైక్యత, మహిళలపై జరుగుతున్న నేరాల నిరోధక చట్టాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బాలికల ఆరోగ్యంపై వాటి ప్రభావాలను వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధా, ఏఎస్ఐ యాదగిరి, మండల సమాఖ్య అధ్యక్షురాలు అంబిక పాల్గొని బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు, సీసీలు, వీఓలు, నర్సింలు, శివయ్య, పద్మావతి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 18:** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో సోమవారం ప్రజా సేవా కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బొడ్డు జోష్న వేణు ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 16వ వార్డుకు చెందిన మొత్తం 8 మంది అర్హులైన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 విలువైన చెక్కులను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరాలనే లక్ష్యంతో ప్రతి ఇంటికీ వెళ్లి స్వయంగా చెక్కులు అందించడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొడ్డు జోష్న వేణు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

# రిటైర్డ్ బీహెచ్ఈఎల్ కార్మికులకు అండగా ఎమ్మెల్యే
# జీఎంఆర్ జలమండలి ఎండీతో ప్రత్యేక భేటీ



**రామచంద్రపురం (మే18 ప్రజాజ్యోతి).** నియోజకవర్గ పరిధిలోని ఉస్మాన్‌నగర్ బీఈ-మ్యాక్ సొసైటీ ప్రజల సమస్యలపై పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు. శనివారం ఆయన హైదరాబాద్ జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డితో ప్రత్యేకంగా సమావే శమయ్యారు. కాలనీ వాసులను ఇబ్బంది పెడుతున్న అదనపు డెవల ప్‌మెంట్ మరియు ఇంప్రూవ్‌మెంట్ ఛార్జీల అంశాన్ని ఆయన సుదీర్ఘంగా చర్చించారు.

**రూ.64 లక్షల అదనపు భారంపై అసంతృప్తి:**

జీవితాంతం కష్టపడి పదవీ విరమణ పొందిన బీహెచ్ఈఎల్ కార్మికులు ఈ సొసైటీలో స్థిరపడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి కోసం వారు ఇదివరకే రూ.3 కోట్లు ప్రభుత్వానికి చెల్లించారని గుర్తు చేశారు. అటువంటి వారిపై మళ్లీ రూ.64 లక్షల అదనపు ఛార్జీలు విధించడం న్యాయం కాదని, రిటైర్డ్ వయసులో ఈ వయ సులో అంత భారం మోయడం వారికి సాధ్యం కాదని స్పష్టం చేశారు. మానవీయ కోణంలో ఆలోచించి ఈ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.

**సానుకూల హామీ ఇచ్చిన జలమండలి ఎండీ:**

ఎమ్మెల్యే వివరించిన వివరాలను పూర్తిగా పరిశీలించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూల వైఖరిని కనబరిచారు. సామాన్య, రిటైర్డ్ ఉద్యోగులకు ఇబ్బంది కలగకుండా ఈ సమస్యను ఉన్నతాధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం అందిస్తామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి స్పష్టమైన హామీ ఇచ్చారు.

## మహిళ సమైక్య సంఘాలపై సీఏల ఇష్టారాజ్యం

- బ్యాంకు నుంచి మహిళా సంఘాల లోన్ తీసుకోవాలంటే మహాప్రసన్నాలు పుట్టాల్సిందే
- ఒక్కో మహిళా సంఘం నుంచి పదుల సంఖ్యల రూపాయల వసూలు
- ఆయా గ్రామాల్లో సిఏలు అనుకున్న వారికే మహిళా సంఘాలకు లోన్లు
- జిల్లా కలెక్టర్ మనోహరపద్ మండలంలోని ఆయా గ్రామాల్లో సిఐ ల పై చర్యలు చేపట్టి వారిని తొలగించాలని మహిళా సంఘాల డిమాండ్ - గతంలో మహిళా సంఘాలకు పని చేస్తున్న గ్రామాల సిఏలు తన సొంత అకౌంట్ లో డబ్బులు వేసుకున్న విషయం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే






**మనోహరాబాద్, మే 18( ప్రజా జ్యోతి)** మహిళా సమైక్య సంఘాలతో ఆయా గ్రామాలలో సిఏలు ఇష్టారాజ్యంగా గోచరిస్తున్నారని పలు సంఘాలు ఆరోపిస్తున్నాయి. మహిళా సంఘాలకు బ్యాంకు వద్ద నుంచి రుణాలు ఇప్పియాలంటే మహా ప్రసన్నాలు ఇవ్వాల్సిందే అని పలు గ్రామాల మహిళ సమైక్య సంఘాలు సీఏ ల పై పలు ఆరోపణలు చేస్తున్నారు. మహిళా సమైక్య సంఘాలకు సీఏ లో అనుకున్న వారికే బ్యాంకు వద్ద నుంచి రుణాలు ఇప్పిస్తూ ప్రజల సంఖ్యల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే గతంలో చూసినట్లయితే మహిళా సమైక్య సంఘాలకు పని చేసే సీఏలు ధనవంతు ఖాతాలో డబ్బులు వేసుకున్నట్లు ఎన్నో వెలుగులోకి వచ్చాయి. అప్పుడప్పుడు సీఏలను మార్చినట్లయితే మహిళా సమైక్య సంఘాలకు సరైన క్రమంలో రుణాలు అందుతాయని పలువురు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఒక్కసారి మహిళా సమైక్య సంఘాల్లో ఏం జరుగుతుందో తెలుసుకొని సీఏలను మార్చినట్లయితే నేరుగా బ్యాంకు వద్ద నుంచి మహిళ సంఘాలకు రుణాలు అందుతాయని పలువురు నోట వినిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మహిళా సంఘాలపై దృష్టి సాధించాలని పలువురు కోరుతున్నారు.

## నామమాత్రంగా సీతానగర్ వడ్లగోలు కేంద్రం



**అల్లాదుర్గం మే 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కొనుగోలు ఎందుకు జరపడం లేదని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం అన్నారు. మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో ఇట్టి సెంటర్ ను ప్రారంభించి రెండు నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక వడ్ల ఇత్తు కూడా కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొంతమంది ఇప్పటికే చేసేదేమీ లేక వారి సొంతంగా తక్కువ రేటుకు బయట వ్యక్తులకు అమ్ముకుం టున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మార్వో వారు దృష్టికి తీసుకువచ్చి ఫోన్లో మాట్లాడడం జరిగిందని తెలిపారు. పేరుకు మాత్రమే నామమాత్రంగా వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్న ఐకెపి అధికారులు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వడ్ల కొనుగోలును వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో ధర్నా కైనా దిగుతామని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ముస్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని.



**అల్లాదుర్గం మే 18 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ పాఠశాల విద్యార్థిని పూజ శ్రీ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన యునెస్కో కమిటీలో బెస్ట్ డెలిగేటుగా అవార్డును అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషనల్ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో మూడు రోజులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన మెదక్ జిల్లా విద్యార్థుల నుండి ముస్లాపూర్ పాఠశాల విద్యార్థి పూజిత యునెస్కో కమిటీలో టర్కీ దేశం తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అవార్డు ను ,ఎంఆర్ ఏఎస్ ఎంపీ రాధ రెడ్డి, సెక్రటరీ టు బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ యూపీఎస్సీ గారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థి పూజ శ్రీ ను, ప్రధానోపాధ్యాయులు రమేష్, గైడ్ టీచర్ సంతోష్, ఉపాధ్యాయులు అభినందించారు.

# బీపీ షుగర్‌పై అప్రమత్తతే ఆరోగ్యానికి రక్షణ

**డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గణేశ్వర్ , సి హెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్**




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 18:** తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా అవగాహన ర్యాలీతో పాటు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజల్లో అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులపై చైతన్యం కల్పించేందుకు వైద్యాధికారులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గణేశ్వర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో 30 సంవత్సరాలు పైబడిన వారి సంఖ్య 3,86,883 ఉండగా, అందులో 1,07,999 మంది అధిక రక్తపోటుతో, 53,995 మంది మధుమేహంతో బాధపడు తున్నారని తెలిపారు. బాధితుల్లో 70 శాతం మందికి ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచిత మందులు అందిస్తు న్నామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రి మరియు గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నా యని వెల్లడించారు. మిగిలిన వారికి కూడా ప్రభుత్వ పరిధిలో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుం టున్నా మని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జీవన శైలిలో మార్పులు చేసుకో వాలని, యోగా మెడిటేషన్ అలవాటు చేసుకోవాలని, ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. బాలి కలకు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ చేయిం చడం ద్వారా సర్వికల్ క్యాన్సర్‌ను నివారిం చవచ్చని తెలిపారు. సీహెచ్‌సీ సూపరిం టెండెంట్ డాక్టర్ అమీర్ సింగ్ మాట్లాడుతూ, తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం లేకుండా బయటకు రావద్దని సూచించారు. బయటకు రావాల్సి వస్తే తలను కాటన్ వస్త్రంతో కప్పుకోవాలని, అన్ని సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబా టులో ఉన్నాయని తెలిపా రు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ మనోహ రాబాద్ కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ కె. బాల నర్సయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ సిబ్బంది, సీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డిఓ






- ఐకెపి కొనుగోలు వద్ద రైతులతో ముచ్చటించిన ఆర్డిఓ జయచంద్ర రెడ్డి
- శ్రీహిత రైస్ మిల్ ఓనర్ కు వడ్లు వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చిన ఆర్డిఓ జయచంద్ర రెడ్డి

**మనోహరాబాద్, మే 18 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మండలంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్టీవో జయచంద్ర రెడ్డి, సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తూ రైతులతో ముచ్చటించి ఎలాంటి అధైర్య పడద్దని చివరి వరకు ప్రతి గింజ కొనుగోలు చేయాలని ఐకెపి క్లస్టర్ వారికి సూచించారు. వడ్లు వీలైనంత త్వరగా రైస్ మిల్క్ తరలించే విధంగా అధికారులు కృషి చేయాలని వారికి ఆర్డీవో తెలిపారు. శ్రీహిత రైస్ మిల్ యజమాన్యంతో వచ్చిన వడ్ల లారీలను వెంటనే కాలు చేసే విధంగా చూడాలని రైస్మిల్ యజమాన్యానికి తెలియజేశారు. ఐకెపి వద్ద వడ్ల కొనుగోలు వేగవంతం పెంచుతామని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దోపిడీ





**మనోహరాబాద్, మే 18 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు విక్రమ్ సింగ్ ఆరోపించారు. మనోహరాబాద్ మండల పరిధిలోని పరికిబండ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో నిర్వాహకులు రైతుల నుండి హమాలీ, బత్తా పేరుతొ డబ్బులు వసూలు చేస్తూన్నారని అయన అన్నారు. తన వద్ద కుడా డబ్బులు వసూలు చేసారని తహసీల్దార్ ముందు వాపోయారు. ప్రభుత్వం రైతులకు మేలు కోసం ధాన్యం కొనుగోలు లో రైతుల నుండి ఎలాంటి రుసుము తీసుకోవద్దని ఉత్తర్వులు ఉన్నా అవేవి పట్టనట్టుగా దర్జాగా డబ్బులు ఇస్తేనే ధాన్యం నింపుతారని నిర్వాహకులు బహటంగానే వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ దోపిడీ పై మనోహరాబాద్ తహసీల్దార్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. దోపిడీ ని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని ఉన్నతధికారులను కోరారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**చీడ పిడల పట్ల తగు జాగ్రత్త లు తీసుకోవాలి**

**మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**



**కొల్చారం( ప్రజాజ్యోతి)మే 18 :** మండలంలోని వరిగుంతం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు ప్రోగ్రామ్ నిర్వహించినట్టు మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. సోమవారం నాడు రైతులకు శాస్త్రవేతలు పలు అంశాలను గురించి చర్చించి వివరించారు . ప్రకృతి వ్యవసాయం, వరి కోయలను కాల్చడం వలన జరిగే నష్టం,వరి పంటలో వచ్చే చీడ పీడల, మార్కెట్ ప్రేఫరెడ్ గురించి, సమతుల్య ఎరువుల వినియోగం, మట్టి నమూనా సేకరణ గురించి స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు , ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సైంటిస్ట్ డాక్టర్. పి. సతీష్ , డాక్టర్. సిహెచ్ రమ్యశ్రీ, సర్పంచ్ పుట్లగల్ల మోహన్, ఉపసర్పంచ్ బాంచ వీరేశం, వార్డు సభ్యులు అరిగే రమేష్ , బోడ దాస్ , సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, గ్రామ పెద్దలు నహీం, తిమ్మయ్య గారి శ్రీహరి గౌడ్, అచ్చన్నపల్లి దుర్గయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీదేవి,వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు.

# లారీల కోసం రోడెక్కిన రైతన్నలు





**20 వేలు ఇస్తేనే లారీ పంపుతాం**

**మొండికేసిన లారీ యూనియన్లు**

**జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తాం**

**సర్పంచ్ దయాకర్ గౌడ్ ఆగ్రహం**

**అన్నదాతలను ఆగం చేస్తున్న లారీ యూనియన్**

**కొల్చారం(ప్రజాజ్యోతి)మే18**: ఇబ్బందులకు గురైన రైతులు ఆగ్రహంతో జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో సోమవారం జాతీయ 765 డి రహదారిపై సుమారు రెండు గంటల పాటు సర్పంచ్ దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతన్నలు లారీల కోసం రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ దయాకర్ గౌడ్ మాట్లాడుతూ సుమారు 3500 వడ్ల సంచులు తూకం వేసి సుమారు ఐదు రోజులు గడుస్తున్నా ఒక్క లారీ రాకపో వడంతో రైతన్నలు ఆందోళన చెందుతు న్నారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీలు ఎందుకు రావడం లేదని సర్పంచ్ లారీ యూనియన్ వాళ్లను నిలదీశారు. బయట మాకు 15 వేలు రూపాయలు ఇస్తు న్నారు 17 వేల నుంచి 20. వేల డబ్బులు ఇస్తేనే లారీలు వస్తాయ ంటూ లారీ యూని యన్ వాళ్లు రైతులకు తెలిపారు. రైతుల దగ్గర లారీ యూనియన్ వాళ్లు డబ్బులు డిమాండ్ చేస్తే అధికారులు ఏం చేస్తున్నారంటూ రైతన్నలు నిలదీశారు. కనీసం తూకం వేసి పెట్టినధాన్యం కూడా రైస్ మిల్లులకు చేరలేక పోతుందన్నారు.తక్షణమే లారీలు రాకపోతే రేపు వందల మంది రైతులతో కలిసి నేషనల్ హైవే చీ౦ 765 ణ రహదారిపై బైఠాయించి రాస్తారోకొ గంటలపాటు నిర్వహిస్తామని అవసరమైతే కేసులు పెట్టినా మేము వెనకాడ బొమని తెలిపారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ హుటాహుటిలో రైతుల దగ్గరికి వెళ్లి రోడ్డుపై బైఠాయించిన రైతులకు నచ్చజెప్పి లారీలు తెప్పిస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్ తో పాటు మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, యాదయ్య ,మహిపాల్ ,దినేష్, దుర్గయ్య ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకాలకుగ్రీన్ సిగ్నల్

**ఇబ్బందులు తొలగిస్తామని హామీ..**

**రైతులహర్షం**

**నర్సాపూర్, మే 18 (ప్రజాజ్యోతి)** అకాల వర్షాల ముప్పు, లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో అల్లాడుతున్న అన్నదాతల కష్టా లకు ఎట్టకేలకు తెరపడనుంది. రవాణా స్తంభించి, మిల్లుల ముందు లారీలు నిలిచిపోవడంపై 'తెలంగాణ రైతు రక్షణ సమితి' గళమెత్తడంతో అధికార యంత్రాం గం దిగొచ్చింది. సోమవారం నర్సాపూర్ మార్కెట్ యార్డును తహసీల్దార్ శ్రీనివాస్ స్వయం గా సందర్శించి, క్షేత్రస్థాయి సమస్య లను పరిశీలించారు. మిల్లుల వద్ద అన్‌లో డింగ్ ఇబ్బందులను తక్షణమే తొలగించి, యుద్ధ ప్రాతిపదికన ధాన్యం తూకాలు ప్రారం భించాలని నిర్వాహకులను ఆదేశిం చారు. రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ప్రతినిధి కుమార్ రెడ్డి నేతృత్వంలో రైతులు చేసిన విజ్ఞప్తికి అధికారులు వెంటనే స్పందించి భరోసా ఇవ్వడంతో మార్కెట్ యార్డులో నిరీక్షణ ముగిసింది. కారుమబ్బుల వేళ తూకాలకు 'గ్రీన్ సిగ్నల్' లభించడంతో, స్థానిక అన్నదాతలు అధికారుల చొరవపై హర్షాతిరేకాలు వ్యక్తం వ్యక్తం చేశారు.



# ముగ్గురిలో ఖుర్చి ఎవరికీ.....

**వర్గ పోరులో మండల పార్టీ అధ్యక్ష పదవి వరించిదేవరిని.....**

**భరిలో మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ గౌడ్ ( గజినీ )**

**రాజన్న లేక అంజన్నా వర్గానికా కుర్చీ.......**







**కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 18:** నర్సాపూర్ నియోజకవర్గం లో జరుగుతున్న వర్గ పోరు పరిణామాల మధ్య ఎవరి వర్గం నుండి మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నికవుతారానేది ప్రశ్నర్ధాకంగా మారింది.పార్టీ అధికారంలో లేకున్నా మొదటి నుండి మండలం లోని ప్రస్తుత పార్టీ మండల అధ్యక్షు లు నాగుల గారి మల్లేష్ గౌడ్,పైతర గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమలను విజయవంతం చేస్తూ క్రియాశీలక కార్యకర్తలుగా పని చేస్తూ సెగ్మెంట్ నాయకుల మెప్పు పొంది శబాష్ అనిపించుకున్నారు. ఎమ్మెల్యే సునీతా రెడ్డి కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లకు కె టీ ఆర్ సమక్షంలో వెళ్ళినప్పటినుండి పార్టీ పరిస్థితి అగమ్య గొచరంగా ఉన్న పదేళ్ల పాటు పార్టిని కాపాడుకుంటూ వచ్చారు. అయితే నియోజకవర్గంలో ప్రస్తుత జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఒక్కడే నర్సాపూర్ కు పెద్ద దిక్కుగా ఉన్న కార్యకర్తలను సమన్వయం చేయడంలో చొరవ చూపలేదనే విమర్శలున్నాయి .ఇది ఆలోచించిన పార్టీ అదిష్టానం నియోజకవర్గం లో ఎలాగైనా పార్టీ సత్తాను చాటలానే దొరనితో టీ పి సి సి కార్యదర్శి గా ఆవుల రాజిరెడ్డి ని నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసిన నాటినుండి ఇప్పటి వరకు ప్రజల మధ్యలోనే ఉంటూ వారి కష్ట సుఖలలో పాలుపంచుకుంటున్నాడు. సెగ్మెంట్ ఎన్నికల సమయం లో టిక్కెట్ ను రాజిరెడ్డి,ఆంజనేయులు గౌడ్, గాలి అనిల్ కుమార్, సోమన్న గారి రవీందర్ రెడ్డి లు ఆశించగా అధిష్టానం ఆవుల రాజిరెడ్డి కి కేటాయిస్తూ బి పామ్ అందజేసింది. టిక్కెట్ ఆశించి నిరాశ చెందిన ముగ్గురు ఒక వర్గంగా ఏర్పడ్డారు. అంతలోనే జిల్లా గ్రంధాలయం చైర్మన్ సుహాసిని రెడ్డి సైతం వీరితోనే ఉండడంతో కార్యకర్తలకు అహర్నిశలు పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలకు దిక్కు తోచని స్థితి ప్రతి మండలంలో నెలకొంది. కాగా మండల పార్టీ అధ్యక్ష పదవి కోసం భరిలో ఉన్న మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ గౌడ్ ( గజినీ ) కు పార్టీ సిద్ధాంతం ప్రకారం అవకాశం దక్కుతుందా లేదా అనేది మండలంలో చర్చణీయంశగా మారింది.మల్లేష్ గౌడ్ రెండవ సారి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ గౌడ్ ( గజినీ ) లు తొలిసారి ప్రయత్నం చేస్తూన్న పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ తుచ తప్పకుండా పార్టీ పట్ల విశ్వాసం కనబరచిన వారే అధ్యక్ష పదవికి అర్హులు అవుతారని సీనియర్ నాయకుల విశ్లేషణ. అయితే ఇటు పార్టీ సిద్ధాంతం, మరియు పార్టీ వర్గ పోరులో ఏ వర్గానికి చెందిన వారికీ అధ్యక్ష పదవి దక్కుతుందో వేచి చూద్దాం.